6. The Liquidator does not represent or warrant the completeness, validity, or marketability of the title documents. Bidders are advised to conduct independent due diligence, including verification of title, inspection of the asset, examination of encumbrances, review of litigation, and verification of municipal permissions or endowment claims. Participation in the auction shall be deemed to constitute confirmation that the bidder has independently verified and satisfied itself regarding all aspects of the asset and has read the e-auction process document, and no claim shall lie against the Liquidator for any error, omission, or misstatement in the information provided.
7. Bidders must note that the aforementioned e-auction process is being conducted in accordance with the Insolvency and Bankruptcy Code, 2016 ("Code") and the relevant regulations thereunder. The liquidator reserves the right, without giving reasons, at any time and in any respect, to amend and/or annul this invitation.
8. Bidders shall submit the requisite documents, including a declaration of eligibility under Section 29A of the Insolvency and Bankruptcy Code through the Baanknet auction platform.
9. Bidders shall deposit the **Earnest Money Deposit (EMD) through the Baanknet auction platform.**
10. **Bidders shall submit an undertaking that they do not suffer from any ineligibility under section 29A of the Code to the extent applicable and that if found ineligible at any stage, the earnest money deposited shall be forfeited.**
11. Interested bidders are advised to submit their expression of interest and participate after reading and agreeing to the relevant terms and conditions mentioned in the e-auction process document uploaded on the website of **https://ibbi.baanknet.com.** For further clarifications, please contact the undersigned.
12. Participation in the e-auction process shall be deemed to constitute confirmation that the bidder has read, understood, and accepted all disclosures contained in the E-Auction Process Document and agrees to bear all risks associated with the asset without any recourse against the Liquidator.

Sd/-
CA. Kambhammettu Sri Vamsi
Liquidator
in the matter of Handum Industries Limited
IBBI Reg. No.: IBBI/IPA-001/IP-P00664/2017-2018/11141
AFA Valid up to: 30-06-2027

Date: 03-08-2026
Place: Hyderabad

PUBLIC NOTICE

NOTICE is hereby given that the below mentioned Authorised Person is no longer affiliated as Authorised Person of Kotak Securities Limited.

Authorised Person Name	Trade Name	Exchange Registration Numbers of Authorised Person	Address of Authorised Person
K ANIL KUMAR	K ANIL KUMAR	NSE - AP0865004391 BSE - AP0106730141462 MCX - 62610	FLAT NO. 302, CLASSIC AVENUE WIDIA COLONY MIYAPUR, HYDERABAD, SERILINGAMPALLY HYDERABAD 500049

Please note that above mention Authorised Person (AP) is no longer associated with us. Any person henceforth dealing with above mention AP should do so, at their own risk. Kotak Securities Ltd. shall not be liable for any such dealing. In case of any queries for the transactions till date, Investors are requested to inform Kotak Securities Ltd. within 15 days from the date of this notification, failing which it shall be deemed that there exists no queries against the above mentioned AP.

kotak Kotak Securities Limited. Registered Office: 27 BKC, C 27, G Block, Bandra Kurla Complex, Bandra (E), Mumbai 400051. CIN: U99999MH1994PLC134051, Telephone No.: +22 43360000, Fax No.: +22 67132430. Website: www.kotak.com / www.kotaksecurities.com. Correspondence Address: Infinity IT Park, Bldg. No 21, Opp. Film City Road, A K Vaidya Marg, Malad (East), Mumbai 400097. Telephone No: 42856825. SEBI Registration No: INZ000200137 (Member of NSE, BSE, MSE, MCX & NCDEX), AMFI ARN 0164, PMS INP000000258, and Research Analyst INH000000586. NSDL/CDSL: IN-IN-DP-629-2021. Compliance Officer Details: Mr. Hiren Thakkar Call: 022-4285 8484, or Email: ks.compliance@kotak.com.

FORM NO INC-26

[Pursuant to rule 30 the Companies (Incorporation) Rules, 2014]

Advertisement to be published in the newspaper for change of registered office of the company from one state to another

Before the Central Government Southeastern Region Bench

In the matter of the Companies Act, 2013, Section 13(4) of Companies Act, 2013 and Rule 30(5) (a) of the Companies (Incorporation) Rules, 2014

AND

In the matter of M/S **PRANA ENGINEERING SOLUTIONS PRIVATE LIMITED** having its registered office at Ammaram Unnasthasan Reddy Tower H NO 1-11-301/3, Gagan Vihar Colony, Hyderabad, Telangana, India, 500016

.....Petitioner

Notice is hereby given to the General Public that the company proposes to make application to the Central Government under section 13 of the Companies Act, 2013 seeking confirmation of alteration of the Memorandum of Association of the Company in terms of the special resolution passed at the Extra Ordinary general meeting held on 31.07.2026 to enable the company to change its Registered Office from "State of Telangana" to "State of Tamil Nadu".

Any person whose interest is likely to be affected by the proposed change of the registered office of the company may deliver either on the MCA-21 portal (www.mca.gov.in) by filing investor complaint form or cause to be delivered or send by registered post of his/her objections supported by an affidavit stating the nature of his/her interest and grounds of opposition to the Regional Director at the address: Regional Director, Southeastern Region Bench, 4th Floor, Corporate Bhavan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad-500068, Telangana within fourteen days of the date of publication of this notice with a copy to the applicant company at its registered office at the address mentioned below:

PRANA ENGINEERING SOLUTIONS PRIVATE LIMITED
AMMARAM UNNASTHASAN REDDY TOWER H NO 1-11-301/3, GAGAN VIHAR COLONY, HYDERABAD, TELANGANA, INDIA, 500016

For and on behalf of the Applicant
Sd/-
K. VAITHYANATHAN
Director
DIN: 07692025

Place: Hyderabad
Date: 03.08.2026

అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానంటేనే వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఉమ్మడి నల్లగొండ, ఆంధ్రప్రభ బ్యూరో: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెబితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయడమే ప్రధానమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే ఎన్నికలలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని ఆయన స్పష్టంగా చెప్పారు. కొంతమంది నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులపై పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.

రైతు..రాజోలి'బండ'బతుకు

- చుట్టూ జలం.. సాగని సేద్యం
- అటు కృష్ణమ్మ.. ఇటు తుంగ'భద్రం' లేని పైర్లు
- ఇది అలంపూర్ రైతు కన్నీటి గాథ

మానవపాడు, ఆంధ్రప్రభ: ఆకాశం వైపు చూస్తే వర్షం లేదు. కాలువ వైపు చూస్తే నీరు లేదు. రెండు వైపులా రైతన్నకు ఎదురుదెబ్బలే. అప్పులు చేసి వేసిన విత్తనం, ఎరువుల షాపులో చేసిన అప్పు, పిల్లల ఫీజులు, కుటుంబం గురించి ఆలోచిస్తే రైతుకు రాత్రిళ్లు నిద్ర పట్టడం లేదు. ఇది కేవలం నీటి సమస్య కాదు. ఇది రెండు నదుల మధ్య నలిగిపోతున్న అలంపూర్ రైతన్న ఘోష. ఆరుకాలం శ్రమించే రైతులు ఆకాశం వైపు చూస్తున్నాయి.

ఇటు తుంగభద్రా, అటు కృష్ణమ్మ రెండూ పక్కనే ఉన్నా, పొలానికి చుక్క నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. అసలు ఆర్డీఎస్‌లో ఏం జరుగుతోందో అర్థం కాకుండా ఉంది. ఇక అలంపూర్ రైతన్న జీవనాడి అయిన ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీమ్)లో నీరున్నా రావడం లేదు. తెలంగాణకు ఆర్డీఎస్‌లో 17.9 టీఎంసీల కేటాయింపు ఉంది, కానీ ఇప్పుడు 5-6 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం. 10 టీఎంసీలు నీళ్లు ఇసుక మేటల వల్లనే వృధా అవుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. ఆర్డీఎస్ హెడ్ వర్క్స్ దగ్గర, కర్ణాటక వైపు భారీగా పూడిక పేరుకుపోయింది. దీంతో నీటి ప్రవాహం ఆంధ్రా వైపునకు ఎక్కువ



వెళ్లి, తెలంగాణ కాలువకు తక్కువ వస్తోంది. 2004లోనే నిపుణుల కమిటీ పూడిక తీయమని చెప్పినా ఇప్పటివరకు పూర్తిగా జరగలేదు. ఇక అలంపూర్ తాలూకాలో 20 వేల ఎకరాల్లో పైర్లు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని రైతులు చెబుతున్నారు. కృష్ణమ్మ గలగల పారుతున్నట్టు కనిపించినా, ఆర్డీఎస్ కాలువ మాత్రం వెలవెలబోతుంటే... మధ్యలో నలిగేది అన్నదాతలే.

అలంపూర్ రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కింద సాగు

అధికారికఆయకట్టు: తెలంగాణ (గద్వాల, అలంపూర్ ప్రాంతం) లో 87,500 ఎకరాలు, కర్ణాటకలో 5,879 ఎకరాలు.. అంటే మొత్తం ఆర్డీఎస్ ఆయకట్టు 92,900 ఎకరాలు. ఇందులో తెలంగాణ వాటా కోసం కేడీ బ్లూడీటీ-1 ప్రకారం 15.9 టీఎంసీల నీరు కేటాయింపు ఉంది.

వాస్తవపరిస్థితి: కాలువ పొడవు 143కి.మీ, అందులో 42.6 కి.మీ కర్ణాటకలో ఉంది. ఆనకట్ట దగ్గర 850 క్యూసెక్కులు వదిలితే సరిహద్దు దగ్గర 770 క్యూసెక్కులు రావాలి కానీ, 25 ఏళ్లుగా కేవలం 400 క్యూసెక్కులే వస్తున్నాయి అని ప్రభుత్వం చెబుతోంది. అందుకే 87,500 ఎకరాలకు ఇవ్వాల్సిన నీటికి బదులు 60,000 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోంది.

పంట పొలాలకు నీరు లేదు

రెండు నదుల మధ్య ఉన్నా మా పంట పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్యలో ఉన్నప్పటికీ మా ప్రాంత రైతులకు సాగునీరు అందని దుస్థితి నెలకొంది. కాల్వలకు నీళ్లు విడుదల కాకపోవడం, బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో నేను వేసిన ఆరు ఎకరాలలో వేసిన పత్తి, మిరప ఎండిపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి సాగునీటిని విడుదల చేయాలి. లేని పక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోతారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలి.

-శేషన్ గౌడ్, రైతు, కంచుపాడు, అలంపూర్

రేపు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల చలో బస్సు భవన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తమ దీర్ఘకాలిక సమస్యల సాధనకై మంగళవారం చలో బస్ భవన్‌కు పిలుపునిస్తున్నట్టు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ప్రకటించారు. ఇప్పటికీ రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు 3 పీఆర్సీల బకాయి రావాల్సి ఉందని, దీనితోపాటు పదవీ విరమణ లబ్ది బకాయిలు వెంటనే విడుదల చేయడంతోపాటు తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య చికిత్సలు జరపాలని కోరుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు బస్‌భవన్ వద్ద నిర్వహించే చలో బస్సుభవన్‌కు పెద్ద ఎత్తున తరలి రావాలని రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

పీఈసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో బీపీఈడీ, యూజీడీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి టీజీపీఈసెట్ -2026 మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 1743 కన్వీనర్ కోటా సీట్లకుగాను, వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్న 1400 మంది విద్యార్థులలో 1106 మందికి సీట్లు కేటాయించినట్లు కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించి, ఫీజు రశీదు, జాయినింగ్ రిపోర్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జాయినింగ్ రిపోర్ట్, ఫీజు రశీదుతో సోమవారం నుండి ఆగస్టు 6 లోపు తమకు కేటాయించిన కాలేజీల్లో స్వయంగా రిపోర్ట్ చేయాలి.

కాలేజీలో ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ విజయవంతంగా పూర్తయిన తర్వాతే విద్యార్థులకు ప్రొవిజనల్ కేటాయింపు జరుగుతుందన్నారు.

ఉర్దూ జర్నలిస్టులకు అండగా ఉంటాం

మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉర్దూ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. ఆదివారం నాంపల్లిలో టీయూడబ్ల్యూజేఏ వార్షిక అవార్డుల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉర్దూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం, ఉర్దూ జర్నలిజం అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. ఉర్దూ భాష అభివృద్ధికి సంబంధించిన లోపాలను సీఎం, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాత్రికేయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది, సమాజంలో పాత్రికేయులకు ప్రత్యేక స్థానం ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.

5న గాంధీ భవన్‌లో మంత్రి సీతక్క ముఖాముఖి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రి సీతక్క బుధవారం గాంధీ భవన్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆమె అందుబాటులో ఉండి ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లవచ్చని గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి.

హిందువులంటే కాంగ్రెస్‌కు చులకన

- బోనాల నిధులకు బిచ్చమెత్తుకోవాలా!
- రంజాన్‌కు రూ.33 కోట్లు.. బోనాలకు రూ. 20 కోట్లా..?
- పండుగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగలను చులకనగా చూస్తున్న దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. మైనారిటీల రంజాన్ పండుగకు రూ.33 కోట్లు కేటాయించి.. 80 శాతం పైగా జనాభా ఉన్న హిందువుల ఉత్సవం అయిన బోనాలకు రూ.20 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. బోనాలకు జనాభా దామాషా ప్రాతిపదికన నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనాలను రాష్ట్రపండుగగా ప్రకటించిన పాలకులు నిధుల మంజూరులో ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంతోపాటు ఈ ప్రభుత్వం కూడా బోనాల ఉత్సవాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. బోనాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కు బీజేపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బోనాల ఉత్సవాల నిధుల కోసం బిచ్చమెత్తుకోవాల్సి వస్తోందా అంటూ మండిపడ్డారు. హైదరాబాద్ జంట నగరాలలోని 3 వేలకు పైగా దేవాలయాల్లో ఉత్సవాలు జరుగుతున్నాయని, దీంతో ప్రభుత్వం ఇచ్చే నిధులు ఏ మూలకు సరిపోతాయని అన్నారు. బోనాల ఉత్సవాలనేపథ్యంలో దారిపొడవునా భక్తులు ఎండలో క్యూలో నిలబడటం, వారికి తాగు నీరు సహా కనీస సౌకర్యాలు లేని విషయాన్ని కేంద్ర మంత్రి గమనించారు. అక్కడి భక్తులను సౌకర్యాలపై ఆరా తీయగా, పలు అంశాలలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలువురు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హిందువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఆలయానికి వచ్చి దర్శనం చేసుకుంటే సరిపోతుందా.. ఇక్కడికొచ్చే భక్తుల బాధలు వారికి పట్టవా అని నిలదీశారు. త్వరలో గణేష్ ఉత్సవాలు రాబోతున్నాయి.. హిందువులంతా ఇట్లనే ఇబ్బందులు పడాల్నా. ఇదేనా పాలన అంటే అని ప్రశ్నించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రే.. కాంగ్రెస్ అంటేనే ముస్లీం..ముస్లీం అంటేనే కాంగ్రెస్.. అని చెప్పారంటేనే హిందువుల పట్ల కాంగ్రెస్‌కు ఎంత చులకన భావం ఉందో అర్థమవుతోందన్నారు. అందుకే హిందూ సమాజం అంతా జాగృతమై పండుగలు, ఉత్సవాలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.

దేశంపై ప్రేమ ఉంటే మీరు దుబాయ్‌లో ఎందుకు?

వివేక్ ఒబెరాయ్, మాధవన్‌ను ప్రశ్నించిన రాజ్‌ఠాక్రే

ముంబై: మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత (ఎంఎన్ఎస్) రాజ్ ఠాక్రే మరోసారి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా బాలీవుడ్ నటులు వివేక్ ఒబెరాయ్, మాధవన్‌గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ప్రశంసించే వారు విదేశాల్లో ఎందుకు నివసిస్తున్నారని ప్రశ్నించారు. ముంబైలో ఎంఎన్ఎస్ విద్యార్థి విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్ ఠాక్రే 'దేశంలో అన్నీ బాగున్నాయని, దేశాన్ని మోదీ అభివృద్ధి చేస్తున్నారని చెబుతున్న వివేక్ ఒబెరాయ్, మాధవన్ తమ కుటుంబాలతో కలిసి దుబాయ్‌లో ఎందుకు ఉంటున్నారు?' అని ప్రశ్నించారు. దేశంపైన, ప్రధాని మోదీపైన అంత ప్రేమ ఉంటే విదేశాల్లో నివసించాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ప్రధాని మోదీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రంలో ఆయన పాత్రలో వివేక్ నటించారని, అలాంటి వ్యక్తి ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్నారని రాజ్ ఠాక్రే అన్నారు. అలాగే మాధవన్ కూడా మోదీ ప్రభుత్వాన్ని ప్రశంసించారని, ఆయన కూడా దుబాయ్‌లోనే నివసిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో సినిమాలు చేసి, సంపాదించి విదేశాలకు వెళ్లిపోతున్నారని ఆరోపించారు.

డెహ్రాడూన్‌లో టిబెటిన్‌ల నిరసన ర్యాలీ

ఢిల్లీ: డెహ్రాడూన్‌లో టిబెటన్ సమాజానికి చెందిన సభ్యులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గత నెల ఆఖరిలో న్యూయార్క్‌లో టిబెటన్ కార్యకర్త లోబ్‌సాంగ్ పాల్డెన్ (లాభా రాంగ్‌డెన్) ఆత్మాహుతి చేసుకున్న ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ప్రదర్శన చేపట్టారు. నిరసనకారులు టిబెటన్ జాతీయ జెండాలు, ప్లకార్డులు పట్టుకుని శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. టిబెట్‌లో మానవహక్కుల పరిస్థితిపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని, టిబెటన్ ప్రజల స్వేచ్ఛ, సాంస్కృతిక హక్కులు, మత స్వాతంత్ర్యాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యూయార్క్‌లో జరిగిన లోబ్‌సాంగ్ పాల్డెన్ ఆత్మాహుతిని టిబెట్ సమస్యపై ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకు చేసిన అత్యంత తీవ్ర నిరసనగా పలువురు టిబెటన్ కార్యకర్తలు అభివర్ణించారు. ఆయనకు నివాళులర్పిస్తూ డెహ్రాడూన్‌లో పాల్గొన్నవారు కొవ్వొత్తులు వెలిగించి, మౌనం పాటించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టిబెటన్ సమాజం తమ పోరాటం శాంతియుత మార్గంలోనే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

మద్యం మత్తు.. కూతురిని చంపిన తల్లి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎల్బీనగర్ పరిధి బైరామల్ గూడలో దారుణం జరిగింది. మద్యం మత్తులో కన్న కూతురిని చెరువులో ముంచి హత్య చేసింది ఓ తల్లి. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్బీనగర్ పరిధిలోని బైరామల్‌గూడలో ఇంజాపూర్‌కు చెందిన లోకసాని రాజేశ్వరి స్థానికంగా నివాసముంటోంది. ఆదివారం సాయంత్రం కడుపున పుట్టిన బిడ్డ 9నెలల చిన్నారి అనురాధను పక్కనే ఉన్న చెరువులో ముంచి హత్యచేసింది. చిన్నారి హత్య స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు నిందితురాలిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటన సమయంలో నిందితురాలు రాజేశ్వరి మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాషింగ్టన్ అడవుల్లో కార్చిచ్చు

న్యూఢిల్లీ: వాతావరణ మార్పులవల్ల అమెరికా, కెనడాలలో కార్చిచ్చులు కొనసాగుతున్నాయి. వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతంలో అగ్నికీలలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. మంటలవల్ల 4.50 లక్షల ఎకరాల పరిధిలో చెట్లు కాలి బూడిదయ్యాయి. ఆ మంటలు సమీప నగరాలకు కూడా వ్యాపిస్తుండడంతో, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు 4వేల మంది అగ్నిమాపక సిబ్బంది నిరంతరంగా శ్రమిస్తున్నారు. తూర్పు వాషింగ్టన్‌లో సుమారు 2.30 లక్షల మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం మూడు వేల ఎకరాల్లో అగ్నికీలలు చురుగ్గా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. బలమైన గాలులు వీస్తుండడంవల్ల మంటలను అదుపు చేయడం సవాల్‌గా మారింది. వాషింగ్టన్‌లోని సుమారు 4 వేల నివాసాలకు ముప్పు పొంచి ఉందన్నారు. స్పోకేన్ ప్రాంతంలో మంటలు విస్తరిస్తుండడంతో, 200 ఇళ్లు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు మేయర్ లిసా బ్రౌన్ తెలిపారు. ఐదు కోట్ల మందికిపైగా అమెరికన్లపై కార్చిచ్చు ప్రభావం ఉంటుందన్నారు.

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు 14 రోజులు రిమాండ్

కర్నూలు రూరల్, చిప్పగిరి, ఆంధ్రప్రభ బ్యూరో: ఇసుక అక్రమ నిల్వ వ్యవహారం రెండు గ్రామాల మధ్య ఘర్షణలకు దారితీసింది. రాజకీయ జోక్యంతో భౌతికదాడుల కారణమైంది. చిప్పగిరి మండలం నేమకల్లు-సంగాల జంట గ్రామాల్లో చెలరేగిన వివాదం టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య బాహాబాహీకి దారితీసింది. రాజకీయ రంగు పులుముకుని ఉద్రిక్తతలు చెలరేగేలా చేసింది. చిన్నపాటి వాగ్వాదంగా మొదలై రాళ్లు రువ్వుకునే పరిస్థితి తలెత్తింది.

అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణగా మారి ఆస్తుల ధ్వంసం, గాయాలకు దారితీసింది. మొత్తంగా ఈ వ్యవహారానికి సంబంధించి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షిని పోలీసులు ఆదివారం అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది. అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

వివాదాల జేఎన్‌టీయూహెచ్!

- టెండర్లు,బినామీలు,కమిషన్లమయం..
- అదుపు తప్పుతున్న పాలన
- సీట్ల అమ్మకాలు, నిధుల మళ్లింపుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక సాంకేతిక విశ్వవిద్యాలయం జేఎన్‌టీయూహెచ్ ప్రస్తుతం వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. కీలక పదవుల్లో ఉన్న వ్యక్తులపై వస్తున్న వరుస ఆరోపణలు వర్సిటీలో విద్యా వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. టెండర్ల కేటాయింపులో బినామీల ప్రవేశం, కొందరు అధికారుల అతిజోక్యం వల్ల వర్సిటీ పరిపాలన అదుపు తప్పుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా రిజిస్ట్రార్ మార్పు వ్యవహారంలో వర్సిటీ ఆచార్యులు, సిబ్బంది రెండు వర్గాలుగా విడిపోయినట్లు సమాచారం. రిజిస్ట్రార్‌ను మార్చాలని కొందరు, మార్చకూడదని మరికొందరు చేస్తున్న ప్రయత్నాలు చివరకు ప్రభుత్వంలోని ఒక కీలక వ్యక్తి, ఎంపీ వద్దకు చేరింది. ఈ రాజకీయ జోక్యంతో వర్సిటీ ప్రతిష్ఠ మసకబారుతోంది.

బిల్లుల విడుదలకు 10 శాతం కమిషన్

గతంలో ఓ ప్రొఫెసర్ వీసీగా ఉన్నప్పుడు చేపట్టిన అనేక నిర్మాణ పనులు, సివిల్ వర్క్స్ బిల్లులను ఏళ్ల తరబడి



పెండింగ్‌లో పెట్టారు. ఆ బిల్లులను విడుదల చేయాలని ఒక పెద్ద స్థాయి వ్యక్తి నుంచి ఫోన్లు వెళ్లినా రూపాయి కూడా కదలలేదు. అయితే, తాజాగా ఒక ఫ్యాకల్టీ మెంబర్ మధ్యవర్తిత్వంతో 10 శాతం కమిషన్‌కు ఒప్పందం కుదిరినట్టు, ఆ వెంటనే 33 పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్టు వర్సిటీలో ప్రచారంలో ఉంది.

ఈ పర్సంటేజీల దందా కోసం కొందరు ఉద్యోగులు వర్గాలుగా ఏర్పడి వర్సిటీని తమ గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు, సీట్ల అమ్మకాల వ్యవహారం కలకలం రేపుతోంది. వర్సిటీలోని ఒక కీలక వ్యక్తికి చెందిన కన్సల్టెన్సీ ద్వారా సీఎస్ఈ బి-కేటగిరీ సీట్లను భారీ మొత్తాలకు అమ్ముకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. కన్వీనర్ కోటా ఫీజు కట్టించి, విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసేలా ప్లాన్ అమలు చేస్తున్నారని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో సీట్లను బ్లాక్ చేశారని సమాచారం.

నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు

సాధారణంగా రూ. 10 లక్షలు ఖర్చు చేయాలన్నా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరి. కానీ, పాలక మండలి అనుమతి లేకుండానే ఏకంగా రూ.4 కోట్లు ఖర్చు చేయడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. దీని వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వారు అనుమానిస్తున్నారు. ప్రైవేట్ కాలేజీల ప్రిన్సిపాళ్ల ర్యాటిఫికేషన్ ప్రక్రియలోనూ అధికారులు షరతులు విధిస్తున్నట్లు తెలుస్తోంది. 15 ఏళ్ల అనుభవం, పీహెచ్‌డీలు ఉన్నప్పటికీ, ముడుపుల కోసమే వారి దస్త్రాలను పెండింగ్‌లో పెడుతున్నారని ఆరోపణలున్నాయి. ఈ పర్సంటేజీ వ్యవహారాలను ఇద్దరు సహాయకులు మధ్యవర్తులుగా ఉండి నడిపిస్తున్నట్లు సమాచారం. చివరికి వర్సిటీ కాన్వొకేషన్‌లో ఇచ్చే స్నాక్స్ కాంట్రాక్టులను కూడా కమిషన్లు ఇచ్చే వారికే కట్టబెడుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జేఎన్‌టీయూ హెచ్‌లో జరుగుతున్న ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆ బడుల్లో ఒకే టీచర్

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలు ఈ కోవలో పని చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో అత్యధికంగా సింగిల్ టీచర్ పాఠశాలుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 16,357, జార్ఖండ్ 9,827, మహారాష్ట్ర 9,269, కర్ణాటక 8,042, ఉత్తరప్రదేశ్ 7,874, రాజస్థాన్ 7,200, పశ్చిమ బెంగాల్ 6,769, తెలంగాణ 4,793, తమిళనాడు 3,957, అసోం రాష్ట్రంలో 3,159 ఉన్నట్టు కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది.

ఒక టీచర్ ,ఐదు తరగతులు, పందల బాధ్యతలు

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతులు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. పాఠశాల లో పని చేసే ఉపాధ్యాయుడే తాళం తీయాలి,బడి గంట కొట్టాలి, విద్యార్థుల హాజరు నమోదు చేయాలి. మధ్యాహ్న భోజన బియ్యం వచ్చిందో లేదో చూడాలి.పిల్లలకు పుస్తకాలు ఇవ్వాలి.ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరాలు నేర్పిస్తూనే, రెండో తరగతికి పదాలు చదివించాలి, మూడో తరగతికి గుణకారాలు చెప్పాలి, నాలుగో తరగతికి సైన్స్ బోధించాలి.ఐదో తరగతికి సామాజిక శాస్త్రం చెప్పాలి. మధ్యలో అధికారులు వస్తే రికార్డులు చూపించాలి, ఆన్‌లైన్ పోర్టల్ లో డేటా నమోదు చేయాలి,తల్లిదండ్రులు వస్తే వారితో మాట్లాడాలి ఇది ఒక్కరోజు కాదు,ప్రతిరోజూ వేలాది సింగిల్ టీచర్ పాఠశాలల్లో ఇదే పరిస్థితి.

విద్యా హక్కు చట్టం అమలేదీ ?

జాతీయ స్థాయిలో విద్యా హక్కు చట్టం 2009లో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి. తరగతిలో 60 మంది విద్యార్థులుంటే కనీసం ఇద్దరు ఉపాధ్యాయులుండాలి. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ అదనపు ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలి. ఒకే ఒక ఉపాధ్యాయుడిపై మొత్తం పాఠశాల భారం వేయకూడదు .అయితే వాస్తవంగా వేలాది పాఠశాలలు విద్యా హక్కు చట్టం ప్రమాణాలకు, మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు విరుద్ధంగా కూడా ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. జాతీయ విద్యా విధానం ప్రకారం ఫౌండేషన్ లిటరసీ, వ్యక్తిగత బోధన, యాక్టివిటీ ఆధారిత లెర్నింగ్, నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్ అమలు చేయాలి. కానీ పాఠశాలలో ఒకే ఒక ఉపాధ్యాయుడు ఐదు తరగతులను బోధిస్తుంటే ఈ లక్ష్యాలు ఎలా అమలవుతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం

సింగిల్ టీచర్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో చదవడం ఆలస్యంగా నేర్చుకోవడం,గణితంలో బలహీనత, ఇంగ్లీష్‌లో వెనుకబడటం,డ్రాప్‌అవుట్ పెరిగి పోయే ప్రమాదం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. ఉన్నత తరగతుల్లో పోటీ సామర్థ్యం తగ్గడం,ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సన్నగిల్లడం జరుగుతుందని చెబుతున్నారు.

ఏఎస్ఈఆర్ అధ్యయనం ఏమి చెబుతోంది?

దేశవ్యాప్తంగా నిర్వహించే విద్యా అంచనా నివేదికల ప్రకారం ప్రాథమిక స్థాయిలోనే పిల్లల చదవడం, గణితం నేర్చుకునే సామర్థ్యంలో లోపాలు ఉన్నాయని చూపిస్తున్నాయి.సింగిల్ టీచర్ పాఠశాలలు ఈ పరిస్థితిని మరింత క్లిష్టం చేసే అంశాల్లో ఒకటిగా విద్యావేత్తలు పేర్కొంటున్నారు.నాణ్యమైన ప్రాథమిక విద్య లేకపోతే ఉన్నత విద్యలో డ్రాప్‌అవుట్లు పెరుగడంతో పాటు,నైపుణ్యాల కొరత ఏర్పడుతుంది.ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. దేశ ఉత్పాదకత దెబ్బతింటుంది.అంటే ఇది కేవలం విద్యాశాఖ సమస్య కాదు.భారత ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపే అంశం ఉంటుందని చెబుతున్నారు.

విజన్-2047కు అతి పెద్ద పరీక్ష

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ప్రతి చిన్నారి చదవగలగాలి,గణితం చేయగలగాలి, డిజిటల్ నైపుణ్యాలు నేర్చుకోవాలి, ఈ పునాది ప్రాథమిక పాఠశాలల్లోనే పడుతుంది. అక్కడే ఒక్క గురువు ఉంటే విజన్-2047 ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్న ఎదురవుతోందని చెబుతున్నారు. ప్రతి సింగిల్ టీచర్ పాఠశాలకు కనీసం మరో ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలి. గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక టీచర్ కేడర్ ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం ఖాళీలను భర్తీ చేసే శాశ్వత నియామక విధానం తీసుకురావాలి, బోధనేతర పనులకు ప్రత్యేక పరిపాలనా సిబ్బందిని నియమించాలి. రేషనలైజేషన్‌లో విద్యార్థుల సంఖ్యతో పాటు తరగతుల సంఖ్య, భౌగోళిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతుల బోధనకు డిజిటల్, అకాడమిక్ సహాయ వ్యవస్థను బలోపేతం చేయాలని విద్యా రంగ నిపుణులు సూచిస్తున్నారు.